# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 166 పేజీలు - 8 శనివారం 10 మే 2025


## డిఫెన్స్ యాక్ట్ పరిధిలో రాష్ట్రాల చర్యలు

### - పాక్ ఘర్షణ దశలో కేంద్రం స్పందన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 09:** పాకిస్థాన్‌తో ఇప్పటి ఘర్షణల నేపథ్యంలో శుక్రవారం కేంద్ర హెూం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలూ , కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక మార్గదర్శకాలు వెలువరించింది. యుద్ధం లేదా సంఘర్షణల దశల్లో పౌరుల భద్రతకు తీసుకోవల్సిన చర్యలను ఈ చట్టంలో పొందుపర్చి ఉంచారు. ఈ సివిల్ డిఫెన్స్ యాక్ట్ లోని నిబంధనల మేరకు రాష్ట్రాలు పౌరుల భద్రతా చర్యలు చేపట్టాల్సిన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీనికి 1968 నాటి సంబంధిత యాక్ట్‌ను ప్రామాణికంగా తీసుకుని తీరాలి. అత్యవసర జాతీయ భద్రత విపత్కర పరిస్థితుల దశలో రాష్ట్రాలు తమ ప్రాంత పరిస్థితులను బట్టి వెంట వెంట తగు చర్యలు తీసుకునేందుకు రాష్ట్రాలు తగు అధికారం సంతరించుకుంటాయి.

## డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం





**తొలి అక్షరం/హైదరాబాద్,మే9:** పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని

వివరాలు 2లో



- ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు
- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాకిస్థాన్ కోలుకోలేని నష్టం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు

## సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 09:** భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య

వివరాలు 2లో



## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తొలి అక్షరం/ఖమ్మం,మే9:** ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేక పోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి.. అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని

వివరాలు 2లో

## యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

- నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్
- మురళీ నాయక్ కుటుంబానికి బాబు పరామర్శ
- దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు
- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- తల్లిదండ్రులకు పవన్ కళ్యాణ్ పరామర్శ





**తొలి అక్షరం/అమరావతి,మే 09:** భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే

వివరాలు 2లో



## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా...

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

**తొలి అక్షరం/హైదరాబాద్,మే9:** పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి

వివరాలు 2లో

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం



## ప్రధాన సమాచార కమిషనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,మే9:** రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటలకు రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎస్ఈసీ రాణి కుముదిని, విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యుద్ధభూమిలో కన్నుమూసిన
# తెలుగువీరుడు

(మొదటి పేజీ తరువాయి)

దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా...

(మొదటి పేజీ తరువాయి)


ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫేల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫేల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్,మే9:**తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయను న్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయను న్నట్లు- అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూ ల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే9:** భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు- రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు- సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



# సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమనాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్‌ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్‌ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్‌ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్‌ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళు తున్నారు.

## ఢిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నద న్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నా మన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎటు-వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబందు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశా రు. పేదలకు అండగా నిలిచేది బీఆర్‌ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. కేసీఆర్ కిట్ పోయింది. రైతుబందు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్‌ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు



- నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం
- తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట
- ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు
- రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన
- ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు
- మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే9:** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

## బార్డర్ లో ఏడుగురు ఉగ్రవాదులను
# మట్టుబెట్టిన బిఎస్ఎఫ్

**తొలి అక్షరం/జమ్మూ,మే9:** జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా జిల్లాలో ఏడుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. శు క్రవారం తెల్లవారుజామున సాంబా జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి భారీగా ఉగ్రవాదుల చొరబాటు ప్రయత్నాన్ని సరిహద్దు భద్రతా దళం భగ్నం చేసింది. జైష్-ఎ-మొహమ్మద్‌తో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఏడుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు అధికారులు వెల్లడించారు. నిన్న రాత్రి 11 గంటల ప్రాంతంలో సాంబా సరిహద్దు సమీపంలో నిఘా గ్రిడ్ ద్వారా అనుమానాస్పద కదలికను బిఎస్ఎఫ్ దళాలు గుర్తించి.. చొరబడేందుకు ప్రయత్నించిన ఉగ్రవాదులను అంతమొం దించాయి. ఒక రేంజర్స్ పోస్టును కూడా ధ్వంసం చేశాయి.



# ప్రజల సహకారంతోనే సమాజాన్ని మరింత భద్రత

• మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్







**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** భారతదేశ వ్యాప్తంగాగా నెలకొన్న యుద్ధ వాతావరణ మరియు సరిహద్దు జిల్లాలో మావోయిస్టుల అలజడులా నేపథ్యంలో నిఘా మరింతగా బలపరిచేందుకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది.సాయంత్రం మరియు రాత్రి వేళల్లో సడెన్ చెకింగ్స్ నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి విచారణ చేయడం జరుగుతుంది.బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రత్యేక బలగాలతో నిఘా చర్యలను ముమ్మరం చేయడం జరిగింది.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచబడింది.గ్రామ స్థాయిలో పోలీస్ కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచడం జరిగింది. జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు సూచనలు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, సంచయాలు లేదా కార్యకలాపాలు కనిపించిన పక్షంలో వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు. మీ సహకారం వల్లే మేము సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలము అని తెలిపారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శుక్రవారం రోజున వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారు కొంతం శ్యామ్ గౌడ్ కుమారుడి వివాహ వేడుకల్లోను, గుండాల మండలం అంబాల గ్రామ బిఆర్ఎస్వీ అధ్యక్షుడు మజ్జిగ సాయి వివాహంలో ను, మోహబూబ్ పేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్ కూతురు వివాహనికి హాజరైన అనంతరం చొల్లేరు గ్రామస్తులు మాటూరు వెంకటేష్ గౌడ్ కూతురు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యదాద్రి భువనగిరి జిల్లాలో లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి మే నెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్), డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు జిల్లా భూమి, రికార్డుల కార్యాలయం, కలెక్టరేట్, యదాద్రి భువనగిరి జిల్లా సెల్ నెంబర్లలో 9177773713: 9640043847 సంప్రదించాలని సూచించారు.

# భారత సైన్యానికి మద్దతుగా శ్రీమత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోనీ శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆపరేషన్ సిందూర్ లో ధైర్యముగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం వెంకటాపురం నందు శుక్రవారం రోజు( 09-05-2025)న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,సర్వేజన సుఖినోభవంతు.



# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపివేయాలి

• కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి • వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ, సభ • చర్చలు జరిపే వరకు పోరాటం ఆగదు: బి విజయ సారథి, ఆకుల రాజు, పాయం చిన్న చంద్రన్న, గౌని ఐలయ్య ,కంచ వెంకన్న, బొర్ర ఆనంద్,, మదార్ పిలుపు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కోరుతూ స్థానిక వివేకానంద సెంటర్ నుండి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బి విజయ సారథి, ఆకుల రాజు, పాయం చిన్న చంద్రన్న, గౌని ఐలయ్య, బొర్ర ఆనంద్, మదర్, కంచ వెంకన్న లు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట గిరిజనులపై అక్రమ దాడులను ఆపాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరారు. ఖనిజ సంపద దోచుకోవడానికి మోడీ అమిత్ షా ఆధ్వర్యంలో ఈ దాడులు జరుగుతున్నాయన్నారు, దాడుల పేరుట ఆదివాసి గిరిజనులను చంపుతున్నారన్నారు, బలగాలను వెంటనే వెనకకు పిలిపించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులతో చర్చలు జరిపి దాడులు ఆపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, గుణగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, హెచ్ లింగ్య నాయక్, భాస్కర్ రెడ్డి, నందగిరి వెంకటేశ్వర్లు, గుజ్జ దేవేందర్,పెరుగు కుమార్,దేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగా చారి, చొప్పరి శేఖర్, వైశ్య స్వామి బంధు మహేందర్ ,పొమ్మయ్య వెలుగు శ్రవణ్, లింగ్య నాయక్, ఆబోతు అశోక్ ,కేదాసు రమేష్, మంద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్‌కు గుణపాఠం

• ఎమ్మెల్యే, మహబూబాబాద్ డా. బి. మురళీ నాయక్






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** నెహ్రూ సెంటర్, మహబూబాబాద్. ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్ కు గుణపాఠం కావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ అన్నాడు. శుక్రవారం నాడు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే 143) ఆధ్వర్యంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్ సంగీభావ ర్యాలీ" లో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే మురళీ నాయక్ పాల్గొన్నారు. మహబూబాబాద్ పట్టణాధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి చేసిన పాకిస్థాన్ కు తగిన శాస్తి జరిగిందన్నాడు. రాతియుగపు క్రూరమైన మానసిక స్థితిలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిపట్ల విచారం వ్యక్తంచేశారు.అనంతరం భారతప్రభుత్వం తీసుకున్న సైనికచర్యతో పాకిస్థాన్ కు బుద్ధి రావాలన్నారు. భారత త్రివిధ దళాలు పాకిస్థాన్ లో బాంబుల మోత మోగిస్తున్నాయన్నారు. ఈ యుద్ధ సమయంలో భారతీయులంతా సైనికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భిక్షం,పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, అమ్మటి వెంకన్న, కిరణ్, గంధసిరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి రాజు, సహాయ కార్యదర్శి బండ రాజ్ కుమార్, కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు కట్ల రాజు, శ్రీనివాస్, రాధాకృష్ణ,దేవేంద్ర చారి, సత్యం గౌడ్స్, నరసింహారావు, ఇండ్ల మహేష్, కటుకూరి ప్రసాద్,అంబాల కుమార్, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, రామకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు, చీకటి మహేష్ గౌడ్, సింగారపు సతీష్, ధార హిందూ భారతి, సందీప్, సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ ధారావత్ వెంకన్న నాయక్, జిల్లా అధ్యక్షులు నందలాల్, మాలోత్ సురేష్, బాదావత్ రాంబాబు, సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి సందీప్, మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం, మందుల రఘు, శాంతన్ రామరాజు, పద్మం ప్రవీణ్, గండు కార్తీక్,సిపిఐ ఎంఎల్ నాయకులు సామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్లలో జయశంకర్ బడిబాట కార్యక్రమం

• కరపత్రాన్నీ విడుదల చేసిన తహసీల్దార్ వి లావణ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో శుక్రవారం రోజున ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కూరెళ్ల ప్రాథమిక పాఠశాల బడిబాట కరపత్రాన్ని ఆత్మకూరు(ఎం) తహసీల్దార్ వి లావణ్య విడుదల చేశారు.తహసీల్దార్ లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తూ విద్యార్థులు ఉన్నత ప్రమాణాలను కాపాడటం కోసం ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారు. కావున మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి సర్వతో ముఖాభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాటుపడుదామని పిలుపునిచ్చారు. మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున్ రావు ,మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య యాదవ్,పాఠశాల కమిటీ చైర్మెన్ రాములమ్మ, మాజీ చైర్మన్ గడ్డం అశోక్,ఎర్కల స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్, ఉపాధ్యాయులు ఆనంద్ మరియు గ్రామ ప్రముఖులు విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.





# జయహో ఆపరేషన్ సింధూర్

- రచయిత బూర రఘు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** పహల్గామ్‌లో చిందిన సింధూరంసింధు నదికి ఆనకట్టయింది ఉగ్రవాదుల గుండెల్లో అగ్ని జ్వాలై యింది భూతల స్వర్గమే ఉగ్రరూపం దాల్చింది శాంతి కపోతాలు సైతం నిశీధిని చీల్చే మిస్సైల్ ఔతున్నాయి శాంతిని కోరే దేశానికి అశాంతిని కలిగిస్తే అగ్నికిలలై ఎగిసిపడతాయి మాంసం ముద్దలై తెగిపడతాయి గీతాసారాన్ని వంటపట్టించుకున్న దేశం ఇది గిరిగీసి బరిలోదిగితే బూతలయుద్ధమేదాయాదీలు సైతం దద్దరిల్లలిసిందేబాలకోట్ దాడిని భరించాంపార్లమెంట్ పై దాడిని సహించాం పుల్వామా దాడి పై శాంతించాం ఈ పహల్గామ్ పాపానికి తప్పదు మూల్యం భరిస్తున్నారు కదా అని బరితెగిస్తే భూమండలం బద్దలవల్సిందే ఉగ్రవాదం అంతం అవ్వాల్సిందేఅడ్డొస్తే పాకిస్తాను అధః పాతాళానికి తొక్కలసిందే పి ఓ కే ను వెనక్కి తీసుకో వాల్సిందే అఖండ భారత్ ను ఏర్పాటు చెయ్యాల్సిందే త్రివర్ణ పతాకాన్ని చేబూని త్రివిధ దళాలు చేసే త్రిశూల యుద్ధానికి చేయూత నిద్దాం మనవంతు సహకారాన్ని అందిద్దాం 140 కోట్ల జనాలం పలకాలి మన జవాన్లకు జేజేలు పట్టాలి భరతమాతకు హారతులు..

# ప్రజల సహకారంతోనే సమాజానికి మరింత భద్రత: స్థానిక ఎస్సై సురేష్





**తొలి అక్షరం/నరసింహుల పేట మే 9:** నరసింహులపేట మండలం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు, మండల వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీ లు చేపట్టిన నరసింహులపేట పోలీస్ లు..ప్రజలకు ఎటువంటి అనుమానిత వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలని సూచన.. భారత్, పాకిస్తాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరసింహులపేట ఎస్సై సురేష్ విజ్ఞప్తి.. చేశారు ఆయన వెంట ట్రైనింగ్ ఎస్ఐ తో పాటు పోలీసులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలో పాల్గొన్న బుగ్గారెడ్డి ఎస్టేట్స్ అధినేత సీనియర్ న్యాయవాది అయినాపురం మనోహర్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ లోని సందా అంజయ్య కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బుగ్గారెడ్డి ఎస్టేట్స్ అధినేత సీనియర్ న్యాయవాది అయినాపురం మనోహర్ రెడ్డి మరియు రాఘవేందర్,రామకృష్ణ, బుగ్గారెడ్డి హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, మే 09:** రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్, బాలరాజు గౌడ్, అంబటి రాజు, శివలింగం, అందే మోహన్, శ్రీనివాస్, ఖదీర్, శ్రీశైలం, వెంకటేష్ గుప్తా, పులిమామిడి రాజేష్ గౌడ్, రాము ముదిరాజ్, అజయ్, రాహుల్, సాయి కిరణ్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో చైత్రమాసం శుక్రవారం లక్ష్మీ పూజలు

**- నూతన ఆలయ అధ్యక్షులు మల్లిపెద్ది శ్రీనివాసులు గుప్తాను సన్మానించిన మలగారి సత్యనారాయణ**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** చైత్రమాసం శుక్రవారం లక్ష్మీ పూజలు పురస్కరించుకొని అర్చనలు పూజా నిర్వహించారు. ఇందులో భాగంగా బండారి రమేష్, మల్లిపెద్ది శ్రీనివాసులు గుప్తా,పోల శశిధర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొందూటి నరేందర్ , బండారి రమేష్,ఎంసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పెద్ది రామ్మోహన్, ఆలయ కోశాధికారి పోల శశిధర్, తాటి నారాయణమూర్తి, పి సాగర్, అంతటి కోటి లింగం గౌడ్, అశోక్, గుబ్బ శ్రీనివాస్ విజయలక్ష్మి దంపతులు, బి బాబ్జి దంపతులు, నడి కూడా రఘునాథ్ యాదవ్ అనిత దంపతులు, కల్వ మురళి, అర్చకులు పి మోహన్ రావు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోర్ల నరేష్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శుక్రవారం రోజున 5వ వార్డు అధ్యక్షులు గోర్ల నరేష్ నేత జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నరేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సైదాపురం మాజీ ఉప సర్పంచ్ దుబ్బాల వెంకట రెడ్డి, ఉపేందర్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, యాదగిరిగుట్ట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, షేక్ హుస్సేన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మెండు భాస్కర్ రెడ్డిని పరామర్శించిన ప్రజా సంఘాల నేతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మెండు భాస్కర్ రెడ్డి సతీమణి ఇటీవల గుండెపోటుతో మరణించిన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ లు శుక్రవారం బసంతాపురంలోని వారి స్వగృహంలో భాస్కర్ రెడ్డిని కలిసి పరామర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ జీవిత భాగస్వామిని కోల్పోయి తీవ్ర విషాద వదనంలో ఉన్న భాస్కర్ రెడ్డి ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని అన్నారు.

# పొడిచేడు వాసి విద్యుత్ స్థంభం విరిగి పడి మృతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో ప్రమాదవశాత్తు చెలక దున్నుతుండగా విద్యుత్తు జె వైరు తగిలి ట్రాక్టర్ పై విరిగిపడ్డ కరెంటు స్తంభం సంఘటన స్థలంలోనే జిట్టా వెంకన్న (27) అనే యువకుడు మృతి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.







# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**తొలి అక్షరం/నరసింహుల పేట మే 9:** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన, జన గణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ శ్రేణులు..బిజెపి మండల అధ్యక్షులు సురాబోయినా సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్ నాయక్ పాల్గొనడం జరిగింది అనంతరం మదన్ నాయక్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కుల గణన చేస్తామని ప్రకటించడం పట్ల బిజెపి నర్సింహపేట మండలం పక్షాన భారత ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్నాం అన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగనల సర్వే తప్పుల తడకగా ఉందన్నారు కొంతమంది నివాసాలకు సర్వే బృందాలు వెళ్లకుండానే కుల గణన సర్వే నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే కారణంగా కొన్ని కులాలకు నష్టం జరిగిందని అన్నారు. దేశవ్యాప్త జనగణన కుల గణన సర్వే దేశవ్యాప్తంగా చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గండి రమేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి కుమారస్వామి ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి యువమోర్చా అధ్యక్షుడు పొడుపుగంటి అంజి %ఓ\% మోర్చా నితీష్ కుమార్ ప్రేమ్ కుమార్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు భారత్ ప్రతీకార చర్య

**● ఇది నయా భారత్" ఆపరేషన్ సిందూరతో పాక్‌లో భారత సైన్యం మెరుపు దాడులు ● భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ గండి రమేష్ గౌడ్**



**తొలి అక్షరం/నరసింహుల పేట, మే 9:** ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులనుభారత్ సైన్యం రాత్రి ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు జరిపారుపాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేశారు ఇది నయా భారత్ అని భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని భారత సైన్యం నిరూపించిందిపాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ వారికి ఆశ్రయం ఇస్తూ సహకరిస్తుంటే భారత్ చూస్తూ ఊరుకోదని నిరూపించిందిసిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ గండి రమేష్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ మండల బిజెపి నాయకులు

# వికలాంగుల హక్కుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

**● ఎన్పిఆర్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**

**● 16,17న ధర్నా, ముట్టడి కార్యక్రమం కరపత్రాలు ఆవిష్కరణ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శుక్రవారం రోజున మండల కేంద్రంలోని బస్టాండు చౌరస్తాలో దగ్గర వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి మండల కమిటీ ఆధ్వర్యంలో మే16,17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంత్యోదయా రేషన్ కార్డులు ఇచ్చి అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోటలో ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని, స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలాని, రోజుకు 600 రూపాయల కూలీ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కూడా ఎన్పిఆర్డిగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈనెల 16,17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలనీ మండల వికలాంగులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి ఆలేరు మండల నాయకులు జి దాసు,మండల నాయకులు చొప్పదండి నాగేష్, మెట్ట శేఖర్, జె సిద్ధులు, పిక్క గణేష్, యారా భాస్కర్, నల్లమాస తులసయ్య, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు తగిన వసతులు కల్పించాలి




**తొలి అక్షరం/చిన్న గూడూరు మే 9:** మండలం. ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్‌లి కార్యదర్శి ఊడుగుల లింగన్న. అఖిల భారత రైతు కూలీ సంఘం aikms. తొర్రూరు డివిజన్. కార్యదర్శి ఇరుగు నాగన్న..ఉగ్గంపల్లి. గ్రామపంచాయతీ. పరిధిలోజరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న . అఖిలా భారత రైతుకులి సంఘం. తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఇరుగు.నాగన్న. పరిశీలించారు ఈ సందర్భంగా ఊడుగుల లింగన్న ఇరుగు నాగన్న లు .మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు కూలీలకు కనీస వేతనం కింద 600 రూపాయలు పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్ నీడ వసతి ఏర్పాటు చేయాలని సూచించారు ప్రతి గ్రూపుకు ఒక మేట్ ని ఏర్పాటు చేయాలని జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయాలని కనీస ఉపాధి హామీ రోజులను వంద నుండి 200 రోజులకి పెంచాలని డిమాండ్ చేశారు వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 500 రూపాయలు చెల్లించాలని ప్రమాదవశాత్తు కూలీలకు ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారం వారం క్రమం తప్పకుండా మాస్టర్ స్లిప్ లు అందించాలని రెండు వారాలకు ఒకసారి డబ్బులు పడేవిధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం. జిల్లా నాయకులు ఎడ్ల మల్లయ్య. సోమిరెడ్డి మాజీ ఎంపిటిసి డీఎస్ వెంకన్న బీసు మంజుల మాజీ సర్పంచ్ ముత్యం అంబరీష గంగ సిరి వెంకన్న భర్త పురం. ఉప్పలయ్య ముత్యం రజిత దొర మల్ల మంజుల ఎడ్ల పూలమ్మ మాలోతు రాములు భర్త పురం. రమేష్ గండి విజయ గుగులోతు కమిలి సాలి ఈ కార్యక్రమంలో ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలింగమంతులస్వామి,పెద్దమ్మ- పెద్దిరాజుల,గంగాదేవి కళ్యాణ మహోత్సవం రాజన్నబావిలోసిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంని ఆహ్వానించిన గ్రామ పెద్దలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపూర్ మండలం రాజన్నబావిలో మే 11న జరుగు శ్రీశ్రీ శ్రీ లింగమంతుల స్వామి, పెద్దమ్మ-పెద్దిరాజుల మరియు గంగాదేవి కళ్యాణ మహోత్సవానికి సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ఆహ్వానం అందచేసిన గ్రామ పెద్దలు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ గంట పరమేష్, నారాయణపురం మాజీ ఎంపీటీసీ బచ్చన గౌని గాలయ్య ,ఆవుల యేసు, బత్తుల సుధాకర్ రాజు, సుధాకర్, పాల్గొన్నారు.

# లక్కారం క్యాంపు ఆఫీసులో కళ్యాణం చెక్కులు అందచేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని లక్కారం క్యాంప్ ఆఫీస్ లో చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు రూరల్ సంబంధించిన కళ్యాణం చెక్కలని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం చౌటుప్పల్ పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాలకు నూతన భవన శంకుస్థాపన చేయడం జరిగినది. మరియు చౌటుప్పల మండలం దామెర గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌కి ఆహ్వాన పత్రిక అందచేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వంగపల్లి గ్రామంలోని రామాలయం గుడి వద్ద జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో జీవధ్వజ స్తంభ నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని కలిసి ఆహ్వాన పత్రికను అందేజేసిన వంగపల్లి గ్రామస్థులు.



# చలో వరంగల్‌ను విజయవంతం చేయగలరు

● తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న



**తొలి అక్షరం/రామన్నపేట మే 9:** జూన్ 2 తారీకు వరకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని10-5-2025 శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్న దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి వరంగల్. హనుమకొండ .ములుగు. భూపాలపల్లి. మహబూబాబాద్ .జనగామ ఖమ్మం .కొత్తగూడెం సూర్యాపేట .భువనగిరి. నల్లగొండ జిల్లాల ఉద్యమకారులు .మహిళా ఉద్యమ కారిని లు .వివిధ జిల్లాలలో రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న నాయకులు. నాయకు రాళ్లు. కుల సంఘాలు. ప్రజా సంఘాలు. కవులు కళాకారులు .మహిళా కళాకారులు. రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మీ యొక్క సంఘీభావం తెలియజేయగలరని.. రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేద్దామని.. ప్రకటించిన జిల్లాల ఉద్యమకారులు .ఉద్యమ నాయకు రాళ్లు గొంతు వినిపించి ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పిడికిలెత్తి తేనెటీగల్లా కదిలి విజయవంతం చేసుకుందాం.అని తెలిపినారు

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గోని చిన్నారులను ఆశీర్వదించిన తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం సిరివేణికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బొర్ర ప్రవీణ్ కుమార్ పిల్లల నూతన వస్త్రా అలంకరణ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తాజామాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి పైళ్ళ శేఖర్ రెడ్డి శుక్రవారం రోజున పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు కంచి మల్లయ్య , బిఆర్ఎస్ నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి,ర్యాకల శ్రీనివాస్, పడాల వెంకటేష్, పాల్గొన్నారు.

# భారత్‌కు రక్ష సుదర్శన చక్రం. !!!



**తొలి అక్షరం/రామన్నపేట మే 9:** పాకిస్తాన్ ను మట్టికరిపిస్తున్న భారత త్రివిధ దళాలు! పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన ఆపరేషన్ సింధూరు కు దాదాపుగా ప్రపంచ దేశాలన్నీ సానుకూలంగా స్పందించాయి. కానీ ఏం చేసినా కుక్కతోక వంకర అన్నట్టు పాకిస్తాన్ పద్ధతులు విధానం మార్పులు రావటం లేదు ఎందుకంటే పహల్గాంలో అమాయక భారత పర్యాటక ప్రజల పై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని హత మారిస్తే భారత ప్రభుత్వం ,సైన్యం ఉగ్రవాద క్యాంపు లపై దాడి చేస్తే పాకిస్తాన్ ప్రభుత్వం సైన్య బలగాలు ,వారికి రక్షణగా నిలుస్తూ భారత్ పై ప్రతిఘటిస్తున్నాయి. అంటే ప్రత్యక్షంగా పరోక్షంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న నేది ప్రపంచం ముందు మరో మారు నిర్ధారణ అయింది. సిగ్గు లేకుండా ఉగ్రవాదుల అంతక్రియల్లో సైన్య బలగాలు ప్రభుత్వ పెద్దలు పాల్గొనడం వారి ద్వందనీతికి నిదర్శనం. ఇకపోతే భారత్ ఆపరేషన్స్ సింధూర్ విజయవంతం గా కొనసాగించబడుతుందని ప్రస్ఫుటంగా చెప్పవచ్చు . మన బలగాలు కేవలం టెర్రరిస్ట్ క్యాంపులు, ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేస్తుంటే చేతగాని పాకిస్తాన్ సైన్యం సరిహద్దుల్లో ఉన్నటువంటి భారత పౌరులను కాల్చి చంపడం చాలా బాధాకరం. ముఖ్యంగా పాక్ టార్గెట్ చేసిన నగరాలు అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పటాన్ కోట, అమృత్సర్, కపూర్తల, జలంధర్, లూథియానా, ఆదంపూర్, చండీగఢ్ తో పాటు భారత్ లో అభివృద్ధి చెందిన రాష్ట్రాల రాజధానులు అయినా ఢిల్లీ, హైదరాబాద్, ముంబై, చెన్నై లాంటి ప్రముఖ నగరాలను దాడులు చేయాలని శతవిధాల ప్రయత్నిస్తున్నాయి. కానీ భారత కు రక్షణగా నిలిచిన వజ్రాయుధం పురాణాల్లో విష్ణుమూర్తి ఆయుధమైన సుదర్శన చక్రం 360 డిగ్రీల కోణంలో భారత్కు రక్షణగా నిలిచింది అనేది చెప్పవచ్చు. ముఖ్యంగా ఈ భారత్ సుదర్శన చక్రం పేరు ఎస్ -400 ఎయిర్ డిఫెన్స్ సిస్టం దీన్ని ట్రాకింగ్ రేంజ్ 600 కిలోమీటర్స్. ఈ సిస్టం 400 కిలోమీటర్ల దూరంలో ఉండగానే శత్రుదేశాలకు చెందిన స్టెల్ ఎయిర్ క్రాఫ్ట్ ఫైటర్ జట్లు నాశనం చేయగల అత్యాధునిక క్షిపణి నాశక వ్యవస్థల్లో ఒకటి. 600 కిలోమీటర్ల దూరంలో ఉండగానే శత్రుశ్రేణుల డ్రోన్స్, క్షిపణులు, యుద్ధ విమానాలను గుర్తించి ట్రాకింగ్ చేసే సామర్థ్యం ఎస్- 400 కు కలదు. ఐదు రక్షణ వ్యవస్థను కొనుగోలు చేయడానికి భారత ప్రభుత్వం 2018 లో ఎస్- 400 స్క్వాడ్రాన్యులు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. గత రెండు రోజులుగా ఎస్ సుదర్శన చక్ర భారత్ ఎయిర్ ఫోర్స్ సామర్థ్యంగా పాక్ దాడులను తిప్పికొడుతూ, లక్ష్యాలను ఛేదిస్తుంది. ఆపరేషన్ సింధూర్ కొనసాగింపుగా భారత త్రివిధ దళాలు 31 ప్రాంతాల్లో దాడులతో పాకిస్తాన్లోని లాహోర్సగా 12 నగరాల్లోని గగనతల రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసింది .నగరాలు లాహో ర్ కరాచీ, సియాల్కోట్ , రావల్ పిండి,చెక్వాల్, బా హాల్పూర్ ,మియాను చోర్, మరియు ప్రధాన నగరమైన ఇస్లామాబాద్ నగరాలపై డ్రోన్స్ మరియు శక్తివంతమైన క్షిపణి లతో ,నిరంతరం దాడులు చేస్తూ ఆపరేషన్ సింధూరిలో భారత్ తన స్పష్టమైన విజయాన్ని ఎగరవేసిందని చెప్పవచ్చు. ఇకపోతే ముఖ్యంగా సరిహద్దుల్లో ఉన్నటువంటి మన భారత పౌరులను కాల్చి చంపుతూ వారి పిరికిపంద చర్యలను కొనసాగిస్తుంది పాకిస్తాన్. మనం పాకిస్తాన్ పౌరులకు గాని ప్రభుత్వాన్ని గాని వ్యతిరేకం కాదని భారత్ స్పష్టం చేస్తూనే ఉగ్రవాద దాడులను ఉగ్రవాదులను సుమారు ఇప్పటివరకు తుద ముట్టిస్తూ ప్రపంచ దేశాలకు కూడా మార్గదర్శకం చేస్తూ వారి సంపూర్ణ మద్దతును కూడగడుతూ ఆక్రమిత కాశ్మీర్ తో పాటు ఉగ్రవాద క్యాంపు లపై దాడులు చేస్తూ భారత సామాన్య పర్యాటకుల రక్తాన్ని చిందించినందుకు ఉగ్రవాదుల రక్తాన్ని సింధూరం వలే రక్తాన్నిఏరులై పారుస్తుందని స్పష్టంగా అర్థమవుతుంది. ఏది ఏమైనప్పటికీ నిరంతరం భారత పౌరులు ఐక్యంగా దేశానికి రక్షణగా నిలుస్తూ శాంతి కాముకులైన భారతీయులు దేశం తెరువు మన పౌరులు తెరువు వస్తే రాజకీయాల కతీతంగా కులమతాలకతీతంగా ఏకతాటిపై వచ్చి దేశాన్ని కాపాడుకుంటారని ప్రపంచం ముందు మరోసారి రుజువు చేయడం జరిగింది. జైహింద్ జై భారత్. ఆపరేషన్ సింధూర్ నిరంతరం కొనసాగించి పాకిస్తాన్ సమస్యను ఉగ్రవాద సమస్యను రూపుమాపాలని అప్పటివరకు భారత ప్రభుత్వానికి త్రివిధ దళాలకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతి భారత పౌరుడు నైతికంగా హార్దికంగా మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ఉంది. ఈ యుద్ధ సమయంలో త్రివిధ దళాలను పనిచేస్తున్నటువంటి సైనికులు అందరికీ సెల్యూట్ తెలియజేస్తూ వారికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వారి కుటుంబ సభ్యులకు భారత ప్రజలందరూ మద్దతు నిలవాలని ఆశిస్తూ.

– విశ్లేషణ: కూనూరు.శ్రీనివాస్ గౌడ్

# ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

● ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ ● జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు, పక్కా ప్రణాళిక ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** శుక్రవారం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ డిమాండ్ కనుగుణంగా ఉన్న కేంద్రాల వద్దకు లారీలను, డీసీఎం తదితర రవాణా సదుపాయాలను సిద్ధంగా ఉంచుకుంటూ. వేగంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం జరుగుతుంది. క్లస్టర్ ఇన్చార్జులు,జిల్లా యంత్రాంగం కలెక్టర్, అదనపు కలెక్టర్ సూచనలు ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించి మళ్లీ అవసరం ఉన్నచోట రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు, తొర్రూరు మండలం చర్లపాలెం, హరిపిరాల, తదితర కేంద్రాల నుండి జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్,మరిపెడ క్లస్టర్ నుండి డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తూ ఎప్పటికప్పుడు కేంద్రాల నిర్వహణ రవాణా చేయు సందర్భంలో సమన్వయం చేస్తూ ఉన్నారు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా సిబ్బందిని టెలిఫోన్ సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో ధాన్యాన్ని తరలించడం కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టారు,కాంట్రాక్టర్స్, హమాలీలు, రైతులతో సంబంధిత అధికారులు సమన్వయం చేస్తూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం తరలించడం జరుగుతుంది.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ గన్ని, సంచులు, తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను చేసి,పారదర్శకంగా వేగంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తుంది.సహకార శాఖ, సివిల్ సప్లై, వ్యవసాయ, హార్టికల్చర్, ఐకెపి , ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు సంబంధిత సిబ్బంది రైతులతో స్నేహపూర్వకంగా ఉంటూ కొనుగోళ్లు చేస్తున్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష సమావేశం

● శుక్రవారం కలెక్టరేట్ (ఎన్ఐసి) సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ లలో సామాన్య ప్రజలకు ప్రతి ఒక్కరికి వేగంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు, ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించడానికి పక్కా ప్రణాళికతో వెళ్తుందని తెలిపారు,జిల్లాలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, టీబి నివారణకు చర్యలు తీసుకోవాలని,హెచ్ఐవి నియంత్రణ కు పకడ్బందీ



ముందస్తు ప్రణాళికలు తీసుకోవాలని, ఎన్సిడి, హై బీపీ, షుగర్, ఇమునేషన్, ఈసిల్, ఆమ్స్ సెంటర్స్, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, ఆర్ బి ఎస్ కే పథకం అమలు, తదితర వైద్య సేవలకు సంబంధించి ప్రోగ్రాం అధికారులు ప్రతినెల షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు,శ్యామ్, మ్యామ్ పిల్లలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత అంగన్వాడి సెంటర్ల ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు,అన్ని వసతి గృహాలలో సెలవుల అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వారిపై ఎప్పటికీ గమనిస్తూ ఉండాలని అన్నారు, వారి యొక్క వైద్య పరీక్షల నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు, జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎలాం టి గైరాజరు లేకుండా విధులు నిర్వహించాలని,సంబంధిత సమయాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని సూచించారు,ప్రస్తుత వేసవి నేపథ్యంలో తగిన ఏర్పాట్లను నిర్వహిస్తూ ముందస్తు వర్షాకాలం నేపథ్యంలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రజలకు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు,ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. భూక్య రవి రాథోడ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్స్ సారంగపాణి, సుధీర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, విజయ్ కుమార్, శ్రావణ్, వోబిలిశెట్టి రామకృష్ణ, అనిల్ గోపి ఉన్నారు.

# గోదావరి జల సాధన సమితి ఆవిర్భావ సదస్సు

**తొలి అక్షరం/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** శనివారం ది.10.05.2025న ఉదయం 11 గంటలకు గార్ల మండల కేంద్రంలోనీ అంబేద్కర్ భవన్లో "గోదావరి జల సాధన సమితి" (సీతారామ ప్రాజెక్ట్ న్యాయ పోరాట కమిటీ) ఆవిర్భావ సదస్సు నిర్వహించనున్నాం. అనంతరం గోదావరి జల సాధన కమిటీని ఏర్పాటు చేయనున్నాం. వివిధ రాజకీయ పార్టీల, రైతు సంఘాల, ప్రజాసంఘాల, కార్మిక సంఘాల, కుల సంఘాల నేతలు, కార్యకర్తలు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి జల సాధన కమిటీ ఏర్పాటును జయప్రదం చేయాలని విజ్ఞప్తి....విశ్వ జంపాల, న్యాయవాది రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేదిక 7793968907.

# తాండ్ర శ్రావణ్ రెడ్డి అన్నగారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** అన్న అనే పదానికి ఆయన ఒక నిదర్శనం, అందరం మనమందరం ఒక్కటే చిన్న పెద్ద అనే తేడా లేదు అందరితో ఆప్యాయత తో కలిసిమెలిసి ఉండడం అయన నైజం. ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నా అంటూ వారి కష్టాలు బాధలు తీరుస్తూ అందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించడం ఆయనకే సాధ్యం. రాజకీయాల్లో చిన్న స్థాయి నుండి ఎదుగుతూ పేరు ప్రతిష్టలు సంపాదించినా అదే హావభావం కలివిడిగా అందరిని కలుపుకుపోయే తనం ఆయన ప్రత్యేకత. అలాంటి పురుషోత్తముడు తాండ్ర శ్రావణ్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ఆ తిరుమల వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు సదా మీపై ఉండాలని, మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి: రామన్నపేట ఎస్సై పి మల్లయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే 9:** రామన్నపేట మండలంలోని ప్రతి గ్రామ ప్రజలకి తెలియజేయునది ఏమనగా మనకు తెలిసో తెలియకో పిల్లలు ఈత కోసమని వెళ్లి ఈ మధ్యకాలంలో చనిపోయినటువంటి సంఘటనలు చూస్తున్నాం మన మండలంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి మన గ్రామాల నుంచి అందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలి మన పిల్లలను గమనిస్తూ ఉండాలి అని కోరుకుంటున్నాను.

# తైక్వాండో కలర్ బెల్ట్ పరీక్ష నిర్వహణ





**తొలి అక్షరం/రామన్నపేట మే 9:** ప్రభుత్వ ఉన్నంతపాఠశాలలో మే 9 న తైక్వోండో కలర్ బెల్ట్ పరీక్ష నిర్వహించడం జరిగింది రామన్నపేట మండలానికిచెందిన క్రీడాకారులు పాల్గొన్నారు రామన్నపేట చెందిన క్రీడాకారులు ఎల్లో బెల్ట్ 3 ఎల్లో వన్ బెల్ట్ 4 రెడ్డ్ బెల్ట్ 1 సాధించారు బెల్ట్ సాధిచిన క్రీడాకారులకు తైక్వోండో సీనియర్ మాస్టర్ పట్టేడ సుధాకర్ బెల్ట్ లను సాధిం చిన క్రీడాకారులకు బెల్ట్ లను అందచేసి వారికి శుభాకాంక్షలు తెలిపారని తైక్వోండో శిక్షకుడు పి పణింద్ర కుమార్ తెలిపారు.

# షాద్ నగర్ కవులకు సత్కారం

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** హైదరాబాదులోని త్యాగరాయగానసభలో తెలుగు భాషకు పట్టాభిషేకం అనే తెలుగు భాష కవి సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన కవులు నరేందర్ రావు,రవి ప్రకాష్ పాల్గొన్నారు.వారికి సంస్థ అధ్యక్షులు బడే సాబ్ చే సన్మాన కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కాసిం విశ్రాంత ఉస్మానియా ప్రొఫెసర్ జయరాములు తదితరులు పాల్గొన్నారు.







# ప్రమాదపు అంచుల్లో 11కేవీ స్తంభం

● ఇంటి సమీపంలోని11కేవీ స్తంభం విరిగి ఉన్నందున ప్రమాదం పొంచిఉందీ అంటున్న కోరే కుమార్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరయు గ్రామ పంచాయతీలో రెండు రోజులుగా 1వ వార్డులో కోరే కుమార్ ఇంటి ముందు 11కేవీ స్తంభం విరిగి పోయింది.ఇట్టి విషయాన్ని విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లిన కూడా వారు స్పందించడం లేదని రాత్రి సమయంలో గాలికి వానకి ఆ భూమిలేవల్లో విరిగి ఉన్న స్తంభం కింద పడితే ఎంత ప్రమాదం జరుగుద్దో హుహించుకుంటేనే మనసు జలదరిస్తుంది అని శివాజీ యువజన మండలి అధ్యక్షుడు కోరే మల్లేశం పత్రికముఖంగా మండల తహసీల్దార్ కి దయచేసి తమరన్న ఏఈకీ తెలిపి స్థంభానికి మరమ్మతు చేయిస్తారని మనవి చేసుకుంటున్నాము అంటున్న మాజీ వార్డు మెంబర్ కోరే మల్లేశం.విద్యుత్ స్తంభం వలన ప్రమాదం జరిగినట్లైతే పూర్తి బాధ్యత విద్యుత్ శాఖ ఏఈనే వహించాలని మల్లేశం అన్నారు.

# గుగ్గిల్ల,తిమ్మాయిపల్లి గ్రామస్తుల పోరాటని ఫలితం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే9:** ఇతనాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గుగ్గిల్ల,తిమ్మాయిపల్లి గ్రామస్తులు చేసిన పోరాటం విజయవంతమైంది.సిద్ధిపేటలోని ప్రధాన జిల్లా కోర్టు ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు,నిర్వహణ పనులను కంపెనీ యాజమాన్యం కొనసాగించకుండా మధ్యంతర నిషేధ ఉత్తర్వును జారీ చేసింది..కొన్ని నెలలుగా గ్రామస్తులు ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిరసిస్తున్నారు.అనేక ధర్నాలు నిర్వహించారు. అధికారులు,రాజకీయ నాయకులకు అనేక విజ్ఞప్తులు సమర్పించారు.చివరికి గ్రామ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారు కోర్టును ఆశ్రయించారు.న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కంపెనీ నిర్మాణ పనులను నిలిపివేయాలని మధ్యంతర నిషేధాన్ని జారీ చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో గ్రామస్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.యాజమాన్యం ఫ్యాక్టరీని వేరే ప్రదేశానికి మార్చే వరకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.




# అక్రమ కేసులు ఎత్తివేయండి

● గిరిజనుల కోసం పోరాడితే అక్రమంగా కేసులు పెడతారా

● సాదుల శ్రీనివాస్, పెరుగు కుమార్ డిమాండ్




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం సలార్ తండా గిరిజనుల భూములు అక్రమంగా తీసుకుంటుంటే వారికి మద్దతుగా పోరాటం చేసిన కేసులో భాగంగా శుక్రవారం కోర్టుకు హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలపై, ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి కోర్టులు జైల చుట్టూ తిప్పారని అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ నిర్మాణం కోసం అక్రమంగా సలార్ తండా గిరిజనుల భూములు లాక్కుంటే వారి మద్దతుగా ధర్నా చేస్తే అక్రమంగా కేసులు పెట్టారన్నారు. గిరిజనుల కోసం పోరాటం చేసిన సందర్భంగా వారికి ఎకరాకు 21 లక్ష ల రూపాయలు పరిహారం అందించారన్నారు. ఇది ఉద్యమకారుల విజయం అన్నారు. ఇంతవరకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసులు ఎత్తివేయలేదు అన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరైన వారిలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, శివాజీ, సురేందర్, మంగ్యా, వెంకన్న, బాలాజీ లు హాజరైనారు.

# ప్రతి సంవత్సరం పది ఫలితాల్లో మహబూబబాద్ జిల్లానే మొదటి స్థానంలో ఉండాలి

● మహబూబబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** ఈ ఏడాది పది ఫలితాల్లో మహబూబబాద్ జిల్లా మొదటి స్థానంలో నిల్వటంతో ఎమ్మెల్యే మురళీ నాయక్ హర్షం వ్యక్తం చేసారు.స్థానిక క్యాంప్ కార్యాలయంలో డిఇఓ,ఎంఈఓ లతో సమావేశం అయ్యారు.ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి పది ఫలితాల్లో 99.29 శాతంతో జిల్లాను మొదటి స్థానంలో నిలపటంతో అధికారులను అభినందించారు.ప్రతి సంవత్సరం ఇదే విధంగా 100శాతం ఉత్తీర్ణలతో ఫలితాలు వెలువడే విధంగా చూడాలి అని పలు సూచనలు విద్య శాఖ అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఇంటి ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎక్కువ సంఖ్యలో చేరే విధంగా విద్యార్థులను తల్లితండ్రులను అవగాహన కల్పించాలి అని అన్నారు.పాఠశాలల్లో మౌలిక వసతుల సదుపాయాల విషయంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రామన్నపేట వైన్స్‌లో జరిగిన దొంగతనం కేసు చేదింపు

● రామన్నపేట సిఐ ఎన్. వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/రామన్నపేట మే 9:** 06.05.2025 రోజు రామన్నపేట లో బస్ స్టాండ్ దగ్గర ఉన్న లక్ష్మి వెంకటేశ్వర వైన్స్ లో క్యాస్ కౌంటర్ లో ఉన్న 2,35,000/- రూపాయలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వైన్ షాపు లోకి వచ్చి దొంగతనం చేసుకొని వెళ్లి పాయినారు అని వైన్ షాపు యజమాని కోనేటి ఎల్లయ్య పిర్యాదు చేయగా కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేయగా! వైన్ షాపు లో ఉన్న సీసీటీవీ ఫూటేజి ఆదారంగా సీఐ రామన్నపేట ఆద్వర్యంలో ఎస్సై రామన్నపేట రామన్నపేట పొలిసు స్టేషన్ సిబ్బంది అందరు కలిసి దర్యాప్తు చేయగా తేది 09.05.2025 రోజు మధ్యాహ్నం సమయం లో నార్కెట్ పల్లి లోని ఆర్టీసీ బస్ స్టాండ్ వెనుకాల కిరాయి కి ఉంటున్న పసుపుల సారయ్య తండ్రి గోపాల్, వయస్సు 32 సంవత్సరాలు అని తెలుసుకొని అతనిని పట్టుబడి చేసి ఇద్దరి పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించుకొని దొంగతనం చేసిన డబ్బులు 2,35,000/- రూపాయలను స్వాదినం చేసుకొని జైలుకు పంపినామని ఎన్.వెంకటేశ్వర్లు, రామన్నపేట సిఐ ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# నేషనల్ డిఫెన్స్ పండుకు విరాళంగా ఒక నెల జీతం ఇవ్వనున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

● సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించిన ఎంపీ చామల




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** భారత ప్రజల రక్షణ కొరకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అహర్నిశలు కష్టపడుతూ దాయాది దేశం చేస్తున్న దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఉగ్ర స్థావరాలపై విరుచుక పడుతున్న భారత త్రివిధ దళాలకు మద్దతు తెలుపుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన ఒక నెల జీతాన్ని నేషనల్ డిఫెన్స్ పండుకు విరాళంగా ఇవ్వనున్నారు.నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఒక నెల వేతనాన్ని విరాళంగా కాంగ్రెస్ నాయకులు ఇవ్వాలని సూచించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించిన ఎంపీ చామల తక్షణమే తన విరాళాన్ని ప్రకటించి అలాగే తోటి లోక్ సభ మరియు రాజ్యసభ ఎంపీలను కూడా తమ విరాళాలను అందించాలని అభ్యర్థించారు.

# ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం


● ఆర్థిక సహాయం అందించిన కిషన్ పరివార్ సీఈవో... డాక్టర్ వివేక్. ● 10 కుటుంబాలకు దాదాపు లక్ష రూపాయల వరకు చెక్కు రూపంలో అందించిన... డాక్టర్ వివేక్.





**తొలి అక్షరం/ మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 9:** గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో పాటు గాలి, వాన బీభత్సానికి డోర్నకల్ మండలం గొల్లచర్ల పరిధి గ్రామంలోని హున్యా తండా, గోదా తండా,రాము తండా, బలపల గ్రామాలను సందర్శించి దాదాపు 10 కుటుంబాలకు ఆస్తి నష్టం జరగగా వారికి ఆర్థిక సహాయం దాదాపు లక్ష రూపాయలు వరకు చెక్కులను అందించారు.శుక్రవారం ప్రధాన బాధితుడు డి ఎస్ ఎఫ్ ఐ నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రతి తండను సందర్శించి వారితో డాక్టర్ వివేక్ మాట్లాడి బాధలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ అకాల వర్షం వలన దాదాపు 10 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్ల పై కప్పు ఊడిపోయి ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు ఎలాంటి సహాయక చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పేరుకు అధికార్లు సర్వేలు చేసి ఇప్పటి వరకు వారికి సహాయం అందించకపోవడం అంటే ప్రజల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని కొనియాడారు.తక్షణమే ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణ సహాయంగా ప్రతి కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల చెక్కులను అందించినట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఆపద కలిగిన నేనున్న అంటూ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డివై గిరి, డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, సూర్య ప్రకాష్,విష్ణు,శివ వర్మ,నరేష్,తరుణ్,వినయ్, పవన్,సునీల్,గ్రామస్థులుతదితరులు పాల్గొన్నారు..

# వివాహ వేడుకలో పాల్గొన్న ముదిరాజ్ సంఘ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని ముదిరాజ్ బంధుమిత్రుల వివాహ వేడుకలు కేకేఆర్ గార్డెన్ రాయికల్ సదా వారి పెండ్లి వేడుకలు నూతన వధూవరులను ఆశీర్వదించిన ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు కావలి యాదయ్య ముదిరాజ్, వారితో పాటు షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్, కార్తీక్ భరత్, అంజయ్య, నరసింహులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం

● ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే9:** పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం వరం లాంటిది అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో 67 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లిలు తల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.అదేవిధంగా 27 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు బత్తిని లింగయ్య, బత్తిని సహదేవ్, బద్దం సంజీవరెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, జక్కా జంగారెడ్డి, గరిసె రవి, పల్సం సతీష్, బాతరాజు బాల నరసింహ, బెలిదే నాగేశ్వర్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, గంగాపురం దైవ దినం మైసోల్లా ప్రవీణ్, డిప్యూటీ తహసిల్దార్ పల్లవి,ఆర్ఐ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అట్లీ-బన్నీ మూవీలో మరో కొత్త పేరు

**• శ్రీనిధిశెట్టి హీరోయిన్ అంటూ వార్తలు**



తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ 22వ చిత్రం లాక్ అయిన విషయం తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని, భారీ బడ్జెట్‌తో హై వీఎఫ్ఎక్స్ టెక్నాలజీని వాడుకుంటూ ఊహించని విధంగా తెరకెక్కించబోతున్నారు. అయితే ఇలాంటి సినిమాలో హీరోయిన్‌ని సెలక్ట్ చేయడం అంటే ఛాలెంజింగ్ అనే చెప్పాలి. అందుకే ఇప్పటి వరకు ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి రాగా. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. కానీ అందరూ ఎక్కువగా సామ్‌కే ఓటేశారు కానీ. తన 'శుభం' మూవీ ప్రమోషన్స్ దీని పై క్లారిటీ ఇచ్చింది. తాజాగా కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో అల్లు అర్జుకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త వార్తలు వెలుగులోకి వచ్చాయి. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు- కోలీవుడ్ టాక్. ఇక రీసెంట్ గా 'హిట్ 3'లో ఈ అమ్మడు యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా, గ్లామర్ పరంగా కూడా బాగానే ఆకట్టుకుంది. మరి బన్నీ మూవీలో ఈ శ్రీనిధి శెట్టి.. ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.




# సరిహద్దుల్లో ఉద్రిక్తతలు

**• థగ్‌లైఫ్ ఆడియో రిలీజ్ ప్రోగ్రామ్ రద్దు**

కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'థగ్ లైఫ్' భారీ తారాగణంతో పాన్ ఇండియా స్థాయిలో సిద్ధమవుతోంది. జూన్‌లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఈ నెలలో భారీస్థాయిలో ఆడియో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని టీమ్ భావించింది. ఈవెంట్ కోసం మే 16న ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. కానీ, ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న టీమ్ ఆడియో రిలీజ్‌ను క్యాన్సిల్ చేసింది. త్వరలోనే కొత్త ఆడియో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపింది. దేశ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల రీత్యా మే 16న జరగనున్న 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్‌ను వాయిదా వేయాలని మేము భావిస్తున్నాం. మన మాతృభూమి పరిరక్షణలో సైనికులు ఎంతగానో పోరాడుతోన్న వేళ ఇది వేడుకలకు సమయం కాదని నమ్ముతున్నాం. సైనికులకు మా మద్దతు తెలియ జేస్తున్నాం. దేశ పౌరులుగా ఇది మా బాధ్యతని కమల్‌హాసన్ ప్రకటన విడుదల చేశారు. ఈవెంట్‌కు సంబంధించి కొత్త డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన చెప్పారు. నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ – మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.

# మావారికి నేను హీరోయిన్ అని తెలీదు



**• అసలు విషయం చెప్పిన నటి అమలాపాల్**

కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రపోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రెగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్య పోయాడు' అంటూ చెప్పుకొచ్చింది అమలాపాల్.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే – టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్స్ట్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ఫ్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ఫ్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.



# పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**- తొర్రూరు మున్సిపాలిటీకి రూ.9.46 కోట్ల నిధుల మంజూరు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే9:** తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా, ఇచ్చిన మాటకు కట్టుబడి, నిధులు మంజూరు సాధించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. రెండు నెలల వ్యవధిలో తొర్రూరు పట్టణానికి రూ.10 కోట్లకు సమానం గల నిధులను సాధించి చూపారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఎన్నికల తరువాత తక్కువ వ్యవధిలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.2025 మార్చి 20న ఎమ్మెల్యేగా తొర్రూరు పట్టణంలోని పలు వార్డుల్లో గల్లీగల్లీ పర్యటించారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్లు, డ్రైనేజీలపై సమీక్ష నిర్వహించారు.పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా గమనించారు.వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ హామీకి అనుగుణంగా ఎమ్మెల్యే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని హైదరాబాద్‌లో కలుసుకుని,తొర్రూరు అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు.వారి నిరంతర ప్రయత్నాలతో రూ. 9 కోట్లు 46 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందిస్తూ ఏ పనినైనా ఇలాగే సాధిస్తా, తొర్రూరు పట్టణ అభివృద్ధి నా ప్రాధాన్యత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా లక్ష్యం, తక్కువ కాలంలోనే ఈ నిధులు రావడం సంతోషకరం, పనులన్నీ త్వరితగతిన ప్రారంభమవుతాయి, అని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే తక్షణ స్పందన, కృషిని అభినందించారు. అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

